VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...


TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 01 ఆదివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 127

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# రైతు రుణమాఫీతో కొత్త చరిత్ర

కాంగ్రెస్ కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పక్కన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పారిశ్రామిక వాడకు 1300 ఎకరాలు ఉండొద్దా..కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫాంహౌస్ ఉండొచ్చు.

- ఏడాదిలో రూ.21 వేల కోట్లతో 25 లక్షల మందికి లబ్ధి
- దేశంలో సాగుకు ఉచిత విద్యుత్తు పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- పాలమూరు ప్రగతికి కేసీఆర్ కుటుంబం మోకాలడ్డు
- మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి 20 లక్షల ఎకరాలకు నీరిస్తా
- ఐదేళ్లలో ఈ ప్రాంతానికి
- రూ.లక్ష కోట్లు తెస్తా
- 'రైతు పండగ' ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ :రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ఏడాది వ్యవధిలో రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.21 వేల కోట్లతో 25 లక్షల మందికి రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని తెలిపారు. వరి వేస్తే ఉరి అని అప్పట్లో కేసీఆర్ అంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం విక్రయించిన 3 రోజుల్లో రూ.500 బోనస్.. రైతుల ఖాతాల్లోకి కనకవర్షంలా వస్తుంటే.. భారాస నాయకుల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు. 'కాళేశ్వరం' నుంచి చుక్కనీరు ఎత్తిపోయకున్నప్పటికీ.. నాటి ప్రాజెక్టుల నీటితో రికార్డుస్థాయిలో 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎసైన్డ్ భూములు, కనీస మద్దతు ధర, దేశంలో రైతులకు ఉచిత విద్యుత్తు, రుణమాఫీ అందించడం కాంగ్రెస్ పేటెంట్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో శనివారం రైతుపండగ ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి, యువతకు ఉపాధి కల్పించే పారిశ్రామికవాడల ఏర్పాటుకు మేం తలపెడితే.. కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని సీఎం విమర్శించారు. భారాస నాయకుల ఉచ్చులో పడితే ప్రజల జీవితాలు ఆగమవుతాయని, అమాయక ప్రజలు జైలుపాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజలు ఎవరో దత్తత తీసుకుంటారని చూడాల్సిన అగత్యం లేదన్నారు. ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లతో సస్యశ్యామలం చేస్తామన్నారు. 20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని ప్రకటించారు. కొడంగల్‌కు పారిశ్రామికవాడ తీసుకువచ్చి 25 వేల మందికి ఉద్యోగాలిస్తామన్నారు. పాలమూరు కోసం పనిచేయడమే తన బాధ్యతని.. 70 ఏళ్ల తరువాత సీఎంగా జిల్లాకు వచ్చిన అవకాశాన్ని చేజారనీయబోమని చెప్పారు.

ఈ గడ్డ కష్టాలు, కన్నీళ్లు చూశా "2023 నవంబరు 30.. తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు పోలింగ్ బూత్‌లకు చీమలదండులా వచ్చి కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి అండగా నిలిచారు. నల్లమల అటవీ ప్రాంతంలోని కొండారెడ్డిపల్లి వాసిగా ఈ జిల్లా కష్టాలు, కన్నీళ్లు చూశాను. కన్నబిడ్డలను వదిలేసి ముంబయికి వలసపోయేవారు. అప్పట్లో వనపర్తిలో చదువుకుంటున్న నేను.. మనకోరోజు వస్తుందనుకున్నా. బూర్గుల రామకృష్ణారావు తరువాత..70 ఏళ్లకు పాలమూరు రైతుబిడ్డకు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చింది.

పార్టీలో నాకన్నా వయసులో పెద్దవారుండగా.. వారంతా పెద్దమనసు చేసుకుని సీఎంగా పనిచేసేందుకు నాకు అవకాశం ఇచ్చారు. వరి వేస్తే ఉరి.. అని కేసీఆర్ అన్నారు భారాస, భాజపా నాయకులు, కేసీఆర్ కుటుంబీకులు ఎలా విమర్శిస్తున్నారో.. మీరంతా చూస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఈ జిల్లాకు ఏం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులకు రుణమాఫీ జరగలేదు. అప్పట్లో కేసీఆర్.. రైతులు వరి వేస్తే ఉరి అన్నారు.

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

## భారత్ గణనీయమైన పురోగతి

## 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం

## ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి


2లో

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సభ.. తెలంగాణకు అమిత్ షా



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 6న బహిరంగ సభ ద్వారా ప్రజలకు వెల్లడించనున్నట్టు చెప్పుకొచ్చారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ ఆఫీసులో శనివారం మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. హామీల అమలులో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్లు లేవు. గత ప్రభుత్వం పరీక్షలు నిర్వహించిన వాటికి వీళ్లు భర్తీ చేశామని చెప్తున్నారు. అరకొర రుణమాఫీ చేసి మొత్తం పూర్తి చేశామని చెప్తున్నారు.రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసేలా ఉద్యమం చేయాలి. కొత్త రక్తం పార్టీలో చేరబోతుంది. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కొత్త నాయకత్వం రాబోతుంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి నాయకత్వం వచ్చేలా కమిటీలు వేయాలి. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని ప్రధాని మోదీ తెలిపారు. మీరు ధైర్యంగా ముందుకి వెళ్ళాలని ప్రధాని మాకు భరోసా ఇచ్చారు.ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో ముందుకు వెళ్తాం. రేపు బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేస్తాం. అసెంబ్లీ, జిల్లలా వారీగా ఛార్జ్‌షీట్ తయారు చేసి విడుదల చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై డిసెంబర్ 6న సరూర్ నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. సభ ద్వారా కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలను వివరిస్తాం. సభకు బీజేపీ జాతీయ నేతలు హాజరవుతారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా లేదా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యే అవకాశం ఉంది' అని చెప్పుకొచ్చారు.

# తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

- కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి
- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం
- 9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు
- 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన

2లో




2లో

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్

# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

- బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
- ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
- కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు


2లో

# మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

- శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..
- నేటిటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు


2లో


2లో

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

2లో


2లో

# తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

- ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
- వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు
## ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్

**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శు క్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**అమరావతి:** ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద రహదారిపై కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తాపడగా అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వద్దే అభినవ్, మణిమాల, ద్రవిడ కౌశిక్, వాహన డ్రైవర్ జయేశ్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

**హైదరాబాద్:** ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

# విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

**గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు**

**నాణ్యమైన భోజనం అందకపోవడంతో**

**రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**




హైదరాబాద్:గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

## మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు

హైదరాబాద్: సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

## అరవింద్ కేజ్రీవాల్?పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

**పాదయాత్రలో కేజ్రీవాల్? నడుస్తుండగా దాడి**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

## టీటీడీ కీలక నిర్ణయం స్థానికులకు ఆ రోజు దర్శనం

**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతినెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడించారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు 10 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,147 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది భక్తులు తలనీలాలు

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

**న్యూఢిల్లీ:** భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న

ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000

కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ %ఖూఖవీ% విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా %ఖూ=హా%, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

## తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

చెన్నై: ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

. తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, పేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

వేగుచుక్క

# మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్

### విక్రయాలతోనే 12 శాతం ఆదాయం



హైదరాబాద్:తెలంగాణలో మందు విక్రయాలు తారాస్థాయికి మించి పోయాయి. ఒకరకంగా ఏరులై పారుతుంది అనుకోవచ్చు. సగటున తొమ్మిది లీటర్ల మద్యాన్ని తెలంగాణ ప్రజలు తాగుతున్నారట. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయం ప్రధాన వనరుగా మారింది. రాష్ట్ర బడ్జెట్లో మద్యం ద్వారా 12 శాతం సమకూరుతోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.ప్రపంచంలో అమ్మే ప్రతి మూడు విస్కీ సీసాలలో? హాఫ్ బాటిల్ హైదరాబాదులో అమ్ముతున్నారంటే మామూలు విషయం కాదు. ఆరోగ్య నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో మద్యం వినియోగం తారాస్థాయిని ఎప్పుడో దాటిపోయింది. వైద్య పరిభాషలో దీనిని మోడరేట్ రిస్క్ అంటారు. ఇదే విషయాన్ని ఇటీవల బ్రిటిష్ మెడికల్ జర్నల్ కూడా పేర్కొంది. భారీగా ఆదాయం వస్తున్నప్పటికీ.. ప్రభుత్వ ఖజానాపై ఉన్న ఒత్తిడి నేపథ్యంలో డిస్టిలరీలు, బ్రూవరీల కోసం మరోసారి ధరలు పెంచే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం ధరల నిర్ణయానికి ఒక కంపెనీ కూడా నియమించింది.. ఈ కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి ఒక నివేదిక కూడా ఇచ్చింది.. అయితే ఆ నివేదికలో దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక కంటే తెలంగాణ లోనే మందు విక్రయాలు ఎక్కువ అని తేలింది.. మందు వినియోగం మాత్రమే కాదు దాని ద్వారా వచ్చే ఆదాయంలోనూ తెలంగాణ టాప్ ప్లేస్ లో ఉంది. ప్రస్తుతం తెలంగాణ జనాభా 3.5 కోట్లు.. ఈ ఏడాది నవంబర్ నాటికి 35,589 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. వీటి ప్రకారం చూసుకుంటే తలసరి లిక్కర్ వినియోగం 9 లీటర్లుగా నమోదయింది. ఇక బీర్ల వినియోగం 10.7 లీటర్లుగా ఉంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం బ్రాండ్లు కాకుండా.. ఇతర కంపెనీల ఉత్పత్తులను విక్రయించింది. ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించింది. ఇక ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం షాపుల విషయంలో టెండర్లు ఆహ్వానించింది. స్థానిక కంపెనీల ఉత్పత్తులను పక్కనపెట్టి, మందుబాబులు తాగే బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఖజానాకు 23 వేల 804 కోట్ల ఆదాయం వచ్చింది.. ఇది కేవలం నవంబర్ నెల నాటి వరకే. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం 4.93 కోట్ల జనాభా ఉంది. ఇక్కడ తలసరిగా 6.4 లీటర్ల మద్యం వినియోగం ఉంది..జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల నిర్వహించిన సర్వేలో గ్రామాలలో అత్యధికంగా మద్యం వినియోగం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది.. జాతీయ తలసరి మద్యం వినియోగం 5.6% కాగా.. దేశ సగటు 9.9 శాతంగా నమోదయింది. తెలంగాణ రాష్ట్ర విషయానికొస్తే ఇది 10% ఎక్కువగా నమోదయింది. తెలంగాణలో మద్యం తాగే వారి సగటు 19 శాతం ఉంది. పట్టణాలతో పోల్చితే గ్రామాల్లో అదనంగా మూడు శాతం మద్యం తాగుతున్నారు. మద్యానికి అలవాటు పడే వారి సంఖ్య పట్టణాలలో తగ్గుముఖం పడుతుండగా.. గ్రామాలలో పెరుగుతోంది..ఇక దక్షిణాది రాష్ట్రాల విషయానికొస్తే గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ప్రకారం 45 శాతం మద్యం విక్రయాలు దక్షిణాది రాష్ట్రాలలోని సాగుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో మద్యం విక్రయాలు అధికంగా ఉన్నాయి. అయితే వీటిల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. మద్యం వినియోగం అధికంగా ఉండడం వల్ల లివర్ సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య అధికమవుతోంది. ముఖ్యంగా ఈ బాధితులు తెలంగాణలో పెరుగుతున్నారు. లివర్ సిరోసిస్ వ్యాధి బారిన పడి.. అది అంతిమంగా కాలేయ వైఫల్యానికి దారితీస్తోంది. కాలేయం వైఫల్యం అయిందంటే అది కచ్చితంగా గుండెపోటుకు కారణం అవుతుంది. చివరికి అది మరణానికి దారితీస్తుంది. ఇటీవల ఈ తరహా మరణాలు తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోయాయి.

# ఐపీసీ 497 కొట్టేసిన సుప్రీం

### ఇష్టమైన బంధం నేరం కాదన్న న్యాయస్థానం

న్యూఢిల్లీ:భారత దేశంలో వైవాహిక బంధానికి మంచి గుర్తింపు ఉంది. మన బంధాన్ని ప్రపంచంలో చాలా దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. మన సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకోవడానికి విదేశీయులు భారత్‌కు వస్తున్నారు. కొందరు విదేశీయులు భారత్‌కు చెందిన యువతీ యువకులను ప్రేమించి పెళ్లి చేసుకుంటున్నారు. ఇక మన వివాహ బంధాలు ఎక్కువకాలం ఉంటాయని భావిస్తారు. అందుకే మన సంప్రదాయాన్ని చాలా మంది విశ్వసిస్తున్నారు. భారతీయులు కూడా ప్రేమ పెళ్లి కన్నా పెద్దలు కుదిర్చిన వివాహాలు ఎక్కువ కాలం నిలబడతాయంటారు. అయితే ఇటీవల పాశ్చాత్య పోకడతో మన యువత కూడా



దారి తప్పుతోంది. పెళ్లికి ముందే ప్రేమ, దోమ, లివింగ్ టుగెదర్, డేటింగ్ అంటూ పెళ్లి తర్వాత జరగాల్సివి పెళ్లికి ముందే కానిచ్చేస్తున్నారు. దీంతో పెళ్లి తర్వాత కూడా కొందరు పాత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఇవి సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి. దాడులకు, హత్యలకు, విడాకులకు దారి తీస్తున్నాయి అయితే వివాహేతర సంబంధం విషయంలో తాజాగా సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. పెళ్లి తర్వాత వివాహిత తన ఇష్టంతో మరో పురుషుడితో శృంగారంలో పాల్గొంటే తప్పుగా పరిగణించలేమని దేశ అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఈమేరకు ముంబై ఖార్ఘర్ స్టేషన్‌లో ఏడేళ్ల క్రితం ఓ వ్యక్తిపై వితంతువు పెట్టిన రేప్ కేసుపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. అది తప్పుడు కేసని కొట్టేసింది. రిలేషన్ బాగున్నప్పుడు శృంగారంలో పాల్గొని.. విభేదాలు వచ్చాక కక్షతో రేప్ కేసులు పెట్టడం సరికాదని పేర్కొంది. ఇది మగవాళ్లకు ఆందోళన కలిగించే అంశమని జస్టిస్ బీవీ. నాగరత్న, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం తెలిపింది. కొందరు పెళ్లి చేసుకుంటామనే ఒప్పందంతో సన్నిహితంగా ఉంటారని, కచ్చితంగా చెప్పలేమని స్పష్టం చేసింది.వివాహేతర సంబంధంపై గతంలో కూడా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భర్తకు మహిళ వ్యక్తిగత ఆస్తి కాదని, వివాహేతర బంధాన్ని నేరంగా పరిగణిస్తున్న ఐపీసీ 497ను కొట్టేసింది. 2018 సెప్టెంబర్‌లో వెలువడిన తీర్పు ప్రకారం మహిళ వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న 497 కు కాలం చెల్లిందని అభిప్రాయపడింది. అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం తెలిపింది. బ్రిటిష్ కాలం నాటిన వ్యభిచార వ్యతిరేక చట్టం మహిళలను మగవారు తమ సొంత ఆస్తిగా పరిగణించేలా ఉందని పేర్కొంది. ఇది వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే అని అభిప్రాయపడింది. ఇష్టంతో శృంగారంలో పాల్గొనడం మహిళల హక్కు అని తెలిపింది. ఆమెకు షరతులు విధించలేమని స్పష్టం చేసింది. వివాహేతర బంధం నేరం కాకపోయినా నైతికంగా తప్పు. దీనిని కారణంగా చూపి విడాకులు తీసుకోవచ్చు అని కూడా ధర్మాసనం తెలిపింది.

# 95 ఎకరాల్లో ఎకో పార్క్

హైదరాబాద్:హైదరాబాద్ నగర శివారులో నిర్మిస్తున్న కొత్వాల్‌గూడ ఎకో పార్క్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. డిసెంబరు 9న ఈ ఎకో పార్క్‌ను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని సుమారు 85 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎకో పార్కును నిర్మిస్తున్నారు. ఈ పార్కులో తొలిదశ పనులు పూర్తయ్యాయి.ఫస్ట్ ఫేజ్‌లో ఎకో పార్కులో పక్షుల గ్యాలరీ, ఎలివేటెడ్ వాక్‌వే, వివిధ రకాల పూల మొక్కలతో ఉన్న పార్క్, బటర్‌ఫ్లై పార్క్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గార్డెన్ అందుబాటులోకి రానున్నాయి. సెకండ్ ఫేజ్ కింద థీమ్ పార్కులు, అక్వేరియం, ఇతర ప్రకృతి అందాలను పర్యాటకులకు మధురానుభూతిని పంచనున్నాయి.ఈ పార్క్‌లో 2.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎలివేటెడ్ వాక్ ఏరియా ఉంది. సముద్ర జీవులతో అక్వేరియం ఏర్పాటు చేస్తున్నారు. లగ్జరీ రిసార్ట్స్, మినీ కన్వెన్షన్ సెంటర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రకృతి రమణీయమైన ల్యాండ్‌స్కేపింగ్ ఇక్కడ స్పెషల్ అని చెప్పాలి. వివిధ రకాల ఆటలు, సాహసాలతో అడ్వెంచర్ జోన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఈ ఎకో పార్క్‌కు 2022 అక్టోబర్ 12న నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. దేశంలోనే అతిపెద్ద అక్వేరియం ఎకో పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇది నగర ప్రజలకు అహ్లాదాన్ని పంచుతుందని కేటీఆర్ అప్పట్లో వెల్లడించారు. నీటిలో నడిచే అనుభూతి ఉండేలా హిమాయత్ సాగర్‌పై ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొత్వాల్‌గూడ వద్ద 85 ఎకరాల్లో రూ.75 కోట్లతో ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

ఆ బడ్జెట్ కాస్త.. రూ.300 కోట్లకు పెరిగింది.

ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగురోడ్డును ఆనుకొని దీన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఎంతో ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్, గుట్టల మధ్య హాయిగా నడిచేందుకు బోర్డు వాక్‌తో పాటు దేశంలోనే అతి పెద్ద అక్వేరియం, ఏవీయరీ (పక్షి శాల) కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టారు.

# గులాబీ పార్టీని అడ్డంగా బుక్ చేసిన రేవంత్

అదిలాబాద్: కొద్ది నెలలుగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ పరిధిలో ఇథనాల్ ఫ్యాక్టరీపై రాద్ధాంతం నడుస్తూనే ఉంది. ఇటీవల అక్కడి ప్రజలు తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేశారు. ఒక రోజంతా నేషనల్ హైవే మీద బైఠాయించి నిరసనకు దిగారు. అక్కడే వంటావార్పు కానిచ్చారు. మూకుమ్మడిగా తరలివచ్చిన ఐదారు గ్రామాల ప్రజలతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణాన్ని తలపించింది. నిరసనకారులకు నచ్చచెప్పేందుకు వచ్చిన ఆర్డీవోను సైతం వారు ముట్టడించారు. ఎక్కడికీ కదలనీయకుండా అడ్డుకున్నారు. చివరకు వీరి ఆందోళనకు ప్రభుత్వం దిగివచ్చింది. ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఆ వివాదం సద్దుమణిగింది.తాజాగా.. ఇథనాల్ ఫ్యాక్టరీపై కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన విషయాలు బయటపెట్టింది. ఒకవిధంగా చెప్పాలంటే కేసీఆర్ బండారాన్ని పూర్తిగా నడిరోడ్డుపై వేసింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దిలావర్‌పూర్ ఘటన పొలిటికల్ హీట్‌ను పెంచింది.



తాజాగా.. ఈ ఫ్యాక్టరీ వివాదం మరోమలుపు తిరిగింది. ఇప్పటివరకు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని అనుమతులు సైతం బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ పరిశ్రమల ఏర్పాటు వెనుక మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉన్నట్లు అందులో ఆయన పేరు ఉందని డాక్యుమెంట్లను రిలీజ్ చేసింది. దాని ద్వారా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మరో తప్పిదాన్ని ప్రజలకు వివరించింది. దిలావర్‌పూర్ ఫ్యాక్టరీ పాపం బీఆర్ఎస్‌దేనన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ చేసింది. కాగా.. ఇప్పటికే ఈ ఫ్యాక్టరీ విషయంలో మంత్రి సీతక్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ ఫ్యాక్టరీకి అన్నిరకాల అనుమతులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. తాజాగా.. ప్రభుత్వం నుంచి ఈ డాక్యుమెంట్లు రిలీజ్ కావడంతో బీఆర్ఎస్ మరింత ఇరుకున పడినట్లుయింది. దీనిపై గగ్గోలు పెట్టిన బీఆర్ఎస్ టీం ఇప్పుడు ఎలా రియాక్ట్ అవుతుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ప్రజలు ముందు పెట్టిన డాక్యుమెంట్లపై ఎలా స్పందిస్తుందా అనేది ఉత్కంఠగా మారింది.స్థానిక గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ నుంచి ఎన్‌ఓసీ తీసుకోకుండా ఫ్యాక్టరీ నిర్మాణానికి లైన్ క్లియర్ చేశారని పేర్కొంది. బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకమంటూ చెప్పుకున్న టీఎస్ఐపాస్ ద్వారా రెడ్ జోన్‌లో ఉండే ఈ ఫ్యాక్టరీకి అత్యవసరం పేరిట అనుమతులు ఇచ్చారని వెల్లడించింది. ఇందులో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం కూడా ఉందని చెబుతూ అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను బయట పెట్టింది. దీంతో ఇప్పుడు ఈ ఇష్యూ మరింత సంచలనంగా మారింది. మరోవైపు.. కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా ఉన్న ఓ కీలక నేత కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి ఈ నిర్ణయం చేసిందని ఆరోపించింది. ఆయన కోసమే అనుమతి ఇవ్వని ఉత్పత్తులను సైతం రాష్ట్ర కేబినెట్‌ను ఒప్పించేలా కేసీఆర్ ఒత్తిడి చేశారన్న టాక్ ఉంది. అందుకే ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే ఇథనాల్ ఫ్యాక్టరీకి మినహాయింపులు ఇచ్చారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ నుంచి కూడా పర్మిషన్ లేకుండా నిర్మాణం ప్రారంభించేలా చక్రం తిప్పారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# 15 ఏళ్ల తర్వాత దీక్షా దివస్ పార్టీకి లైఫ్ వచ్చేనా

హైదరాబాద్: గత 15ఏళ్లలో ఎప్పుడూ జరపని రేంజ్‌లో దీక్షా దివస్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు నేతలు. కరీంనగర్ అలుగునూరు చౌరస్తా నుంచి..సిద్దిపేట వరకు..ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు మరోసారి ఉద్యమం నాటి ఉద్వేగ భరిత సీన్లు కనిపించాయి. దీక్షా దివస్‌తో గులాబీ పార్టీ మళ్లీ సెంటిమెంట్‌ను రగిలించే ప్రయత్నం చేస్తున్నారు. 2009 దీక్షా దివస్ నుంచే అగ్గి రాజుకుంది. అప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని రగిలించింది. ఇప్పుడు మళ్లీ ఆ చౌరస్తా నుంచే..పోరుకు సిద్ధమవుతోంది గులాబీ పార్టీ. 2009లో కేసీఆర్ తెలంగాణ కోసం దీక్ష చేపట్టేందుకు కరీంనగర్ నుంచి బయలుదేరగా..అలుగునూరు చౌరస్తాకు రాగానే పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి గులాబీ బాస్‌ను ఖమ్మంకు.. తర్వాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. తర్వాత ఉద్యమం పీక్ లెవల్‌కు చేరుకుని అనుకున్న లక్ష్యం ప్రకారం 2014లో తెలంగాణ ఏర్పాటు అయిపోయింది. అలా నవంబర్ 29 కేసీఆర్ దీక్ష తెలంగాణ చరిత్రను తిరగరాస్తే..బీఆర్ఎస్ పార్టీని ఆకాశానికి ఎత్తింది.ఇప్పుడు మరోసారి దీక్షా దివస్ నుంచి పోరుకు రెడీ అవుతోంది గులాబీ పార్టీ. కేసీఆర్ నిరాహార దీక్షకు బయలుదేరి ఎక్కడైతే అరెస్ట్ అయ్యారో అదే అలుగునూరు చౌరస్తాలో పెద్ద ఎత్తున దీక్ష దివస్ నిర్వహించింది బీఆర్ఎస్. ఈ ప్రోగ్రామ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. భారీ బైక్ ర్యాలీ, జన సందోహం మధ్య దీక్షా దివస్ కార్యక్రమం జరిగింది. ఇక సిద్దిపేటలో మాజీమంత్రి హరీశ్‌రావుతో పాటు జిల్లాల్లోనూ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున కార్యక్రమాలతో హోరెత్తించారు. గత పదిహేను ఏళ్లలో ఎప్పుడూ ఇంత గ్రాండ్‌గా దీక్షా దివస్ జరగలేదు. ఈసారి మాత్రం గులాబీ పార్టీ నేతలంతా దీక్షా దివస్‌లో పార్టిసిపేట్ చేశారు.దీక్షా దివస్‌ను ఈ రేంజ్‌లో నిర్వహించడానికి ఎన్నో కారణాలు ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడంతో..పార్టీతో పబ్లిక్‌కు ఉన్న ఎమోషనల్ అటాచ్‌మెంట్ తగ్గిందని భావిస్తున్నారట. అందుకే సెంటిమెంట్‌ను వర్కౌట్ చేయాలని అనుకుంటున్నారట. ఏ కరీంనగర్ గడ్డ నుంచి అయితే కేసీఆర్ నిరాహార దీక్ష మొదలుపెట్టారో అక్కడి నుంచే మళ్లీ పునర్వైభవం తెచ్చుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. కేసీఆర్ అంటే తెలంగాణ..తెలంగాణ అంటే కేసీఆర్ అని పేరు ఎలా ఉందో.. టీఆర్ఎస్ అంటే తెలంగాణ..తెలంగాణ అంటే టీఆర్ఎస్ అన్నట్లుగా ఉండేది పరిస్థితి. కానీ బీఆర్ఎస్‌గా మారిపోయిన తర్వాత ప్రజల్లో పార్టీ పట్ల అంత అటాచ్‌మెంట్ లేకుండా పోయిందని అంచనా వేస్తున్నారట. అందుకే ఆనాటి ఉద్యమ గుర్తులను యాదికి చేసుకుంటూ దీక్షా దివస్‌ను గ్రాండ్ నిర్వహించారన్న టాక్ వినిపిస్తోంది.ఇప్పటికే బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మారుస్తారన్న చర్చ జరుగుతోంది. పార్టీ పేరులో తెలంగాణ పదం లేకపోవడం లోటుగా ఫీల్ అవుతున్నారట నేతలు. టీఆర్ఎస్ అంటేనే ప్రజల్లో ఒక ఎమోషన్ ఉండేదని..బీఆర్ఎస్‌గా మార్చడం వల్ల కూడా కొంత డ్యామేజ్ జరిగిందని అనుకుంటున్నారట. తెలంగాణ వాదం తమ పేటెంట్‌గా భావిస్తోన్న గులాబీ పార్టీ..తెలంగాణ వాదాన్ని కొనసాగించేలా కార్యాచరణను అమలు చేసేందుకు రెడీ అవుతోంది. తెలంగాణ వాదం నుంచి కార్యకర్తలు విడిపోతే.. చెడిపోతామంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్‌ను బట్టి చూస్తే సెంటిమెంట్ అస్త్రాన్ని మరోసారి వర్కౌట్ చేయాలని పార్టీ భావిస్తున్నట్లు స్పష్టం అవుతోంది.మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రాంతీయ పార్టీలు సత్తా చాటడంతో ..తమ పార్టీ కోర్ బ్యాగ్రౌండ్ అయిన తెలంగాణ స్లోగన్ మరోసారి తెరమీదకు తేవాలని ఫిక్స్ అయిపోయిందట గులాబీ పార్టీ. అటు ఎమ్మెల్సీ కవిత కూడా తెలంగాణ జాగృతి పేరు మీదే యాక్టివిటీ చేస్తుండటంతో..బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వాదాన్ని మళ్లీ భుజాన ఎత్తుకోబోతుందని..సెంటిమెంట్ వర్కౌట్ అయ్యేలా ప్లాన్ చేస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కమలం ఎంపీలు, ఎమ్మెల్యేలకు క్లాస్

### ఇంటిని చక్కదిద్దే పనిలో ప్రధాని

హైదరాబాద్:రాష్ట్ర బీజేపీ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందా? అంటే ఔననే సమాధానం వస్తుంది.. తెలంగాణలో ప్రత్యామ్నాయం తామే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మేమే, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ నేతలు ప్రకటనలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం చేపట్టేది మేమే అంటూ బీజేపీ నేతలిస్తున్న స్టేట్ మెంట్లు గ్లోబల్ ప్రచారంలా ఉన్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్లోనే కాదు, ఆపార్టీ సానుభూతిపరుల్లోనూ జరుగుతుండటం గమనార్హం. అందుకు గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మిషన్ 90 లక్ష్యంగా, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన బీజేపీ తెలంగాణలో 8 స్థానాలకు పరిమితం అయ్యింది. ఇక దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో చార్ సౌలక్ష్యంతో, మోడీ ఫిర్ ఎక్ బర్ నినాదంతో హడావుడి చేసిన బీజేపీ కేవలం 240 కే పరిమితం కావాల్సి వచ్చింది. తెలంగాణలోనూ డబుల్ డిజిట్ పార్లమెంట్ స్థానాలు సాధిస్తామని చెప్పుకున్న కాషాయ నేతలు 8 స్థానాలే దక్కించుకోగలిగారు. అలా అనుకున్న లక్ష్యాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయినప్పటికి ఆ పార్టీ నేతలు నేటికి అదే స్లోగన్స్, అవే గ్లోబల్ ప్రచారం, అదే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుండటం చర్చనీయంశంగా మారుతోంది.ఎన్నికల వైఫల్యాలు అటుంచుతే, గత ఎన్నికలే రాష్ట్ర బీజేపీలో కొత్త కుంపట్లను రగిలించాయి. కొత్త, పాత నేతల పంచాయితీ పీక్



స్టేజ్ కి చేరి, కీలక నేతలు పార్టీకి దూరమవడానికి కారణమయ్యిందనే టాక్ వుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం తామే అని హడావుడి చేసిన కాషాయపార్టీ ఎప్పటికప్పుడు బొక్క బోర్లా పడుతూనే ఉంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయితి రాష్ట్ర బీజేపీలో సైలెంట్ గా ముదురుతుంది. ఇక గత ఎన్నికల్లో ఊహించని వారంతా విజయం సాధించారుగెలుస్తారని ఎక్స్పెక్ట్ చేసినవారంతా ఓటమి పాలయ్యారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాజాసింగ్ మినాహిస్తే అంతా కొత్త ముఖాలే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. రాజాసింగ్ మినాహాయిస్తే ఏలేటితో సహా మిగితా ఏడుగురు పార్టీకి సంబంధం లేని కొత్త వారే. ఇక పార్లమెంట్ సభ్యుల పరిస్థితి కూడా అలాగే కనిపిస్తుంది.గెలిచిన ఎనిమంది ఎంపీల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను మినహాయిస్తే అందరూ పార్టీకి కొత్తవారే. అలా గెలిచిన వారిని కూడా రాష్ట్ర నాయకత్వం నిలబట్టుకుంటుందా? లేదా ? అనే అంశం చర్చల్లో నలుగుతుంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారితో రాష్ట్ర నాయకత్వం వ్యవహారిస్తున్న తీరే ఆ అనుమానాలకు తావిస్తుందంటున్నారు.కొత్త నేతలెవరైనా పార్టీలోకి వస్తే అంత తొందరగా జీర్ణించుకోలేని మనస్తత్వం పాతనేతల్లో బలంగా కనిపిస్తుంది. పాత నేతల వైఖరి కారణంగానే బీజేపీలో చేరిన కీలక నేతలంతా పార్టీకి దూరమయ్యారన్న అభిప్రాయం ఉంది. ఇక గెలిచిన ఎమ్మెల్లేలను, ఎంపీలను సరిగ్గా చూసుకుంటారాంటే అదీ లేదు. వారిని డీల్ చేసే విషయంలో రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న తీరు విమర్శలపాలవుతుంది. కనీసం ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్ కు పార్టీ ఆఫీసులో ఛాంబర్ కేటాయించ లేదు.ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయం పూర్తిగా కొరవడింది. ఆ క్రమంలో కొత్త, పాత నేతల పంచాయితీలతో నేతలతో పాటు క్యాడర్‌లో కూడా గందరగోళం నెలకొంటుంది. అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్‌గా పార్టీలోకి కొత్తగా వచ్చిన ఏలేటిని ఎలా నియమిస్తారని పార్టీలోని పాత నేతలు ఇప్పటికీ సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. ఏలేటి కూడా అందర్నీ సమన్వయం చేసుకోవడంలో విఫలమవుతుండటంతో.. ఎనిమిది మంది ఎమ్మెల్లేలు ఎనిమిది దిక్కులన్నట్టు వ్యవహారం నడుస్తోంది.అటు కొత్త పాత నేతల పంచాయితీ, ఇటు ఎంపీలు, ఎమ్మెల్లేలు వర్సెస్ రాష్ట్ర నాయకత్వం మధ్య గ్యాప్. మరోవైపు ఎమ్మెల్లేలు వర్సెస్ ఎమ్మెల్లేలు, ఇంకోవైపు అధ్యక్ష కుర్చీ పీకులాట వంటి తగాదాలు రాష్ట్ర బీజేపీని అధోగతి పాలు చేస్తున్నాయని పార్టీ వర్గాలు వాపోతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఇతర పార్టీల కీలక నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నుంచి సైతం కీలక నేతలు పార్టీ వీడుతున్నారనే సంకేతాలు ఏమైనా ఉన్నాయా..? ఆ సంకేతాలు అధిష్టానానికి అందాయా? అందుకే బీజేపీ ఎమ్మెల్యేలలు, ఎంపీలకు బ్రెయిన్ వాష్ చేసేందుకే మోడీతో అపాయింట్మెంట్ ఫిక్స్ చేశారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వేగుచుక్క

# ఆ డైరెక్టర్ లేకపోతే నేను లేను

'నన్ను 'ఆర్య'తో స్టార్‌ని చేసింది సుకుమార్. ఈ రోజు నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే కారణం సుకుమార్. నా ఎదుగుదలకు కారణం ఆయనే. ఇంత వేడుక జరుగుతున్నా ఆయన రాలేదు. ఇంకా సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఇన్ని డబ్బులొస్తాయి. ఇంత పేరొస్తుంది అని లెక్కలేసుకొని చేసిన సినిమా కాదది. ప్రేక్షకులకు ఓ బెస్ట్ ఇవ్వాలి, గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అని చేసిన సినిమా. 'పుష్ప2' బిగ్గెస్ట్ ఇండియన్ సినిమా అయ్యిందంటే కారణం మీ ఆదరణే.' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. బ్లాక్‌బస్టర్ 'పుష్ప'కు సీక్వెల్‌గా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో బన్నీ మాట్లాడారు. అయిదేళ్ల ప్రయాణం 'పుష్ప'తో స్పెషల్ బాండింగ్ ఏర్పడేలా చేసిందని, బన్నీకి జోడీగా నటించడం, సుకుమార్ లాంటి జీనియస్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని కథానాయిక రష్మిక మందన్నా తెలిపారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు.

# పుష్ప టికెట్ రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది.

డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.



# అందులోకి నా భార్యను లాగొద్దు మీడియాకు రాజ్‌కుంద్రా విజ్ఞప్తి



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. 'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు



# ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.

# ఓటీటీలోకి అమరన్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటించగా.. కమల్ హాసన్, మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు.



# వడ్డీతో సహా వస్తుంది.. గుర్తు పెట్టుకో

దక్షిణాది సినీరంగంలో నయనతార-ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్-నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.



# ప్రశాంత్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ టైటిల్ అదేనా..?

'దేవర' చిత్రంతో అపూర్వ విజయాన్ని అందుకున్నారు ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన హిందీ చిత్రం 'వార్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హృతిక్‌రోషన్ మరో కథానాయకుడిగా నటిస్తున్న ఈ మల్టీస్టారర్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ డైరెక్ట్ చేయబోయే ప్రాజెక్ట్‌లో జాయిన్ కాబోతున్నారు ఎన్టీఆర్. ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ప్రశాంత్‌నీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని చెబుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా వెల్లడించనున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చిత్ర బృందం కూడా ఇదే టైటిల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ సస్పెన్స్ వీడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. ఫిబ్రవరి లేదా మార్చిలో షూటింగ్ మొదలుకానుందని సమాచారం.

